# SPMVV IN NEWS

www.spmvv.ac.in

JANUARY,2026

VOLUME 3, ISSUE 1


## యువజనోత్సవాల్లో మహిళా వర్సిటీ విద్యార్థుల సత్తా




విజేతలైన విద్యార్థినులతో వర్సిటీ అధ్యాపకులు

**తిరుపతి రూరల్:** చెన్నైలోని హిందూస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సంయుక్తంగా నిర్వహించిన 39వ ఇంటర్ యూనివర్సిటీ యువజనోత్సవాల్లో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు సత్తా చాటారు. ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించిన సౌత్ దక్షిణ జోన్ యువజనోత్సవం - 2025లో మహిళా వర్సిటీకి చెందిన విద్యార్థినులు వివిధ సాంస్కృతిక, నాటక, లలిత కళా విభాగాల్లో మొత్తం 9 బహుమతులు సాధించి విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని వర్సిటీ అధికారులు తెలిపారు. విశ్వ విద్యాలయ సాంస్కృతిక సమన్వయకర్త ఆచార్య ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి కృషి, విద్యార్థుల ప్రతిభను వీసీ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజని అభినందించారు.

## సబీహా తబస్సుమ్‌కి యంగ్ సైంటిస్ట్ అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోని మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ చండీ కుమారి మార్గదర్శకత్వంలో సబీహా తబస్సుమ్ కొక్కంటి చేసిన వినూత్న పరిశోధనకు గుర్తింపుగా యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించింది. అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ 19వ వార్షిక సదస్సుతో పాటు, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్ బయోమెడికల్ సైన్సెస్‌తో సాంకేతికతను సమగ్రపరచడంపై ప్రతిష్టాత్మక గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో ఈ గౌరవం లభించింది. సూక్ష్మజీవుల ద్వారా ఖైటోసనేస్ ఎంజైమ్ ఉత్పత్తి ఆప్టిమైజేషన్ పై ఆమె చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఈ మేరకు మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి.ఉమ సబీహా తబస్సుమ్ అభినందించారు. అంతర్జాతీయ వేదికపై విద్యార్థిని గుర్తింపు ముఖ్య విద్యలయానికి గర్వకారణమని పేర్కొన్నారు.




## ఆకట్టుకుంటున్న కళాకృతుల ప్రదర్శన



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన స్టార్టప్ 'శాన్విత' ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రారంభమైన ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోంది. ఈ ప్రదర్శనలో పర్యావరణహిత పట్టు గూళ్లతో తయారు చేసిన బొకేలు, ఆకర్షణీయమైన పూల బుట్టలు, డెకరేషన్ వస్తువులతో పాటు మంగళగిరి, వెంకటగిరి, నీరుగట్టువల్లి, శ్రీకాళహస్తి తదితర ప్రాంతాలకు చెందిన చేనేత, పట్టు చీరలు, ట్వాజులు, డ్రెస్ మెటీరియల్ తదితర ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పట్టు పూల వస్తువులు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఈ స్టార్టప్‌ను విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు ప్రొఫెసర్ సుజాత, ప్రొఫెసర్ సావిత్రి, ప్రొఫెసర్ రజనీ, ప్రొఫెసర్ విజయకుమారి, డా. నీరజ కలిసి ప్రారంభించారు.

## SPMVV inaugurates smart classrooms with IMOP CSR support

HANS NEWS SERVICE
TIRUPATI

SRI Padmavati Mahila Visvavidyalayam (SPMVV) on Wednesday inaugurated two state-of-the-art smart classrooms under Corporate Social Responsibility (CSR) initiative of India Metal One Steel Plate Processing Private Limited (IMOP), Sri City.

The smart classrooms, implemented at a cost of Rs 10 lakh, have been set up in Departments of Computer Science and Business Management.

On the occasion, a Memorandum of Understanding (MoU) was signed between SPMVV and IMOP in the presence of Vice-Chancellor Prof V Uma. The MoU envisages cooperation in academic development, infrastructure support, skill enhancement, internships, placements and women-centric educational initiatives.




SPMVV V-C Prof V Uma and IMOP MD Taizo Iwami exchanging MoU documents in Tirupati on Wednesday. Registrar Prof N Rajani and others are seen

Highlighting the importance of industry–academia collaboration, Prof Uma said such partnerships play a crucial role in enhancing academic excellence and empowering women through quality education.

Registrar Prof N Rajani and IMOP Managing Director Taizo Iwami also spoke.

During the day, the SSIIE–Technology Business Incubator (TBI) of SPMVV signed an MoU with Ratan Tata Innovation Hub (RTIH), Tirupati, to strengthen startup ecosystem. The MoU was signed by Registrar Prof N Rajani and Dr Vijay Mathur of RTIH in the presence of Vice-Chancellor Prof V Uma and SSIIE–TBI CEO Dr J Surya Kumar.

## Special NSS wing conducts special camp in Sanambatla

Published - December 15, 2025 08:02 pm IST - TIRUPATI

A.D. RANGARAJAN

Add as a preferred source on Google




SPMVV NSS wing and India Post conducting Aadhaar enrolment drive as part of a special camp at Sanambatla village in Chandragiri mandal of Tirupati district. | Photo Credit: BY ARRANGEMENT

Sri Padmavati Mahila Viswa Vidyalayam (SPMVV), through its National Service Scheme (NSS Unit 17), conducted a special camp aimed at ensuring the overall transformation of ...mbatla village in Chandragiri mandal.



ఆచార్య విద్యావతి, ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థినులు

## మహిళా వర్సిటీలో ముగిసిన కార్యశాల

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఉమెన్ బయోటెక్ ఇంక్యుబేషన్ ఫెసిలిటీ(డబ్ల్యూబీఐఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి జరుగుతున్న కార్యశాల బుధవారం ముగిసింది. డబ్ల్యూబీఐఎఫ్ సంచాలకులు ఆచార్య విద్యావతి మాట్లాడుతూ పీఎం ఉష -మేరు పథకం కింద 6 పరికరాల వినియోగంపై విద్యార్థినులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీనివల్ల హెచ్‌పీఎల్‌సి, జీసీ-ఎంఎస్, ఫ్లాష్‌క్రోమటోగ్రఫీ వంటి ఆధునిక పరికరాలను తమ పరిశోధనలకు విద్యార్థినులు సులువుగా వినియోగించుకోవచ్చన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేశారు. రీసెర్చ్ అసిస్టెంట్ అమల, విద్యార్థినులు పాల్గొన్నారు.



Tailoring unit Inaugurated

## మహిళా వర్సిటీలో 'ఇన్‌స్పైరింగ్ మైండ్స్'పై సదస్సు



సదస్సుకు హాజరైన పలువురు ప్రముఖులు

**తిరుపతి రూరల్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం 'ఇన్‌స్పైరింగ్ మైండ్స్'పై సదస్సు నిర్వహించారు. స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ టి.సుధ, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్, పీఎం ఉషా, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి, గణాంక శాస్త్ర విభాగం ఇన్‌చార్జి హెచ్‌ఓడీ డాక్టర్ ఎం.శివపార్వతి సదస్సులో పాలు పంచుకున్నారు. దక్షిణాఫ్రికాలోని యూనివర్సిటీ ఆఫ్ జూలు ల్యాండ్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ శ్యామల కృష్ణనాయర్, డాక్టర్ అనిల్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా ఆ సదస్సుకు హాజరయ్యారు. సదస్సులో మొదటగా మద్రాస్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎం.ఆర్. సింధుమోల్ 'స్టాటిస్టిక్స్ మైండ్' అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం, ప్రొఫెసర్ శ్యామల కృష్ణ నాయర్ పరిశ్రమల్లో మల్టీస్కేల్ ప్రాసెస్ మానిటరింగ్, సింగులర్ స్పెక్ట్రమ్ డీకంపోజిషన్ వంటి అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించారు.

## బీటెక్ విద్యార్థులకు ఘనంగా టాలెంట్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని బీటెక్ రెండవ ఏడాది విద్యార్థులు మొదటి ఏడాది జూనియర్లకు టాలెంట్ డే ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీని ద్వారా జూనియర్ల మధ్య మంచి సంబంధాలు, ప్రోత్సాహం లభించడంతో అన్ని విషయాల్లో మద్దతు నిలవాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఓఈటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున, ప్రెసిడెంట్ కరికులర్, కో-కరికులర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ వై.దేవసేన, బీఎస్ అండ్ హెచ్, అధ్యాపకులు, మొదటి, రెండో ఏడాది బి.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంపై అవగాహన



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 22 ఆధ్వర్యంలో బ్రాహ్మణ పట్టు గ్రామంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు వంటల పోటీలు నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్. భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పోషక విలువలు గల ఆహారాలతో రుచికరమైన వంటకాలను తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీఎస్ బ్రహ్మణపట్టు ప్రధానోపాధ్యాయులు టి.మోహన్ విస్తరణాధికారి డాక్టర్ ఎస్.తులసి హాజరై పాల్గొన్న మహిళలను అభినందించి పోషకాహార ప్రాముఖ్యతపై ప్రసంగించారు. బహుమతులు అందజేశారు. వాలంటీరులు కూడా పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం-
### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య అవగాహన ఒప్పందం

**తిరుపతి యూనివర్సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి లోని ఎస్ఎస్ఐఐఈ-టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తిరుపతి మధ్య స్టార్టప్ మరియు ఆవిష్కరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై ఎస్ఎస్ఐఐఈ టిబిఐ తరఫున ప్రొఫెసర్ ఎన్. రజని, మరియు ఆర్‌టీఐహెచ్ - తిరుపతి తరఫున డాక్టర్ విజయ్ మాథూర్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ సమక్షంలో, ఇరు సంస్థల ప్రతినిధులను అభినందించారు ఒప్పందం ద్వారా తిరుపతి ప్రాంతం స్టార్టప్‌లు, పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలలో మరింత ముందుకు సాగనుందని తెలిపారు

## నైపుణ్యాభివృద్ధితోనే ఆర్థిక స్వావలంబన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో మహిళలు విద్యార్థులు విద్యతోపాటు జీవనోపాధికి నైపుణ్యాభివృద్ధితోనే ఆర్థిక స్వావలంబన కలుగుతుందని విసి ప్రొఫెసర్ వి.ఉమ తెలిపారు. మహిళా వర్సిటీ అధ్యయన కేంద్రం మూడు రోజుల టైలరింగ్, అప్పేరల్ డిజైనింగ్ శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని, మహిళా విశ్వవిద్యాలయం హోమ్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బేకరీ యూనిట్‌ను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ఘనంగా ప్రారంభించారు. స్టార్టప్ వంటి ఆలోచనలకు అవకాశం కల్పించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని మాట్లాడుతూ విద్యార్థులలో స్వతంత్ర నిర్ణయ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సామాజిక ఆర్థిక సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు టైలరింగ్ టూల్ కిట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు.సి.వాణి, టి.సుధ, ప్రొఫెసర్లు అరుణ, బిందు, నీలిమ, డాక్టర్.కే. హైమావతి, మహిళా అధ్యయన కేంద్ర, విభాగ సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాలలో జ్ఞాన అంతరాలు తగ్గించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రభుత్వ పరిశోధన బోధన వ్యవసాయ రంగాల మధ్య జ్ఞాన అంతరంగాలను తగ్గించాల్సిన అవసరం ఉందని హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పద్మావతి మహిళా వర్సిటీ బయోసైన్సెస్ అండ్ సెరి కల్చర్ విభాగం ఆధ్వర్యంలో స్థిరమైన "సెరికల్చర్ కోసం సాంకేతిక పరిజ్ఞానం బదిలీ" అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ వర్క్‌షాప్ సోమవారం విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.విజయ కుమారి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధన, బోధన, వ్యవసాయ రంగాల మధ్య జ్ఞాన అంతరాలను తగ్గించాల్సిన అవసరాన్ని తెలిపారు. మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ వి ఉమ, మాజీ విసి డాక్టర్ ఎస్బి దండిన్ మాట్లాడుతూ ఈఐ మెషిన్ లెర్నింగ్, నానోటెక్నాలజీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ రైతులకు సాంకేతిక బదిలీలో ఉన్న సవాళ్లపై మాట్లాడారు. సెరికల్చర్ మేనేజర్ సిఎస్ రామలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపురుగుల పరిశ్రమలోని సవాళ్ల గురించి మాట్లాడారు. అలాగే సైంటిస్టులు డా.ఎస్.బాలసరస్వతి, డా.ఎస్.మురళి పట్టుపురుగు వ్యాధులు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ సెరి కల్చర్ రైతులకు డాక్టర్ ఎస్.బి. దండిన్ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో 200 మంది సెరికల్చర్ రైతులు, వాటాదారులు, అధికారులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 62 మంది ఉద్యోగాలకు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన 62 మంది విద్యార్థినులు

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్, ఎంసీఏ విద్యార్థినులకు ఎపిఐటిఎ సంస్థ మంగళవారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పలువురికి ఉన్నత ఉద్యోగాలు లభించాయి. అందులో 62 మంది ఉద్యోగాలు సాధించారని ప్లేస్‌మెంట్ అధికారి ఆచార్య బి కిషోరి తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను ఉపకులపతి ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని, ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ పి మల్లికార్జున అభినందించారు.

**Wishing you a Happy and Prosperous New Year 2026**

Published by: Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502